## పాఠము - 35

# (అల్లాహ్ నిర్ణయించిన విధిపై సహనం-ఈమాన్‌లోని అంతర్భాగమే)

అల్లాహ్ ఖుర్ఆన్‌లో ఈ విధముగా ఉపదేశించెను:

مَآ اَصَابَ مِنْ مُّصِيْبَةٍ اِلَّا بِاِذْنِ اللّٰهِ ۗ
وَمَنْ يُّؤْمِنْ بِاللّٰهِ يَهْدِ قَلْبَهٗ ۗ وَاللّٰهُ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ﴿١١﴾

**"అల్లాహ్ అనుమతి లేనిదే ఏ ఆపదా రాదు. ఎవడు అల్లాహ్‌ను విశ్వసిస్తాడో అతని హృదయానికి అల్లాహ్ (సరైన దిశలో) మార్గదర్శకత్వం వహిస్తాడు. అల్లాహ్ అన్ని విషయాలూ తెలిసినవాడు." *(64:11)***

హజరత్ అల్‌ఖమా (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా విశదీకరించిరి: "దీని అర్థం ఏ వ్యక్తికైన కష్టము కలిగినప్పుడు అతడు ఇది అల్లాహ్ (తీర్పు) ఉపాయమని గ్రహించి దానిని సమ్మతించి మనస్సుతో అంగీకరిస్తాడు."

హజరత్ అబూహురైర (రజి అల్లాహు అన్హు) ప్రవక్త బోధనను ఈ విధముగా ఉల్లేఖించెను: "ప్రజలలో ధిక్కరించే రెండు అలవాట్లు కలవు. వంశములను ఎత్తిపొడుచుట, మరణించినప్పుడు బిగ్గరగా ఏడ్చుట." *(ముస్లిం)*

హజరత్ అబ్దుల్లా బిన్ మస్ఊద్ (రజి అల్లాహు అన్హు) ప్రవక్త బోధనను ఈ విధముగా ఉల్లేఖించెను: "కష్ట సమయములలో తమను తాము హింసించుకొనువారు, బట్టలు చించుకొనువారు, అజ్ఞానపు మాటలు పలుకు వారు, మాలోని వారు కారు." *(బుఖారి, ముస్లిం)*

హజరత్ అనస్ (రజి అల్లాహు అన్హు) ప్రవక్త (సఅసం) బోధనను ఈ విధముగా ఉల్లేఖించిరి (తిర్మిజీ, హాకిం, తబ్రాని) "అల్లాహ్ తన దాసునికి మంచి చేకూర్చదల్చుకుంటే అతని పాపములకు ఇహలోకములోనే శిక్ష విధిస్తాడు, ఏ దాసునికి కీడు చేయదలచుకున్నాడో అతని పాపముల శిక్షను నిలిపివేస్తాడు.

చివరికి ప్రళయ దినం రోజు అతని పాపములకు పూర్తి లెక్క కడతాడు."

ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) ఈ విధముగా ఉపదేశించెను: "పెద్ద పరీక్ష, పెద్ద బహుమానము ఉండును. అల్లాహ్ ఏదైనా జాతిని ప్రేమించిన ఎడల వారిని పరీక్షించును. ఎవరైతే ఆ పరీక్షకు సమ్మతించునో అల్లాహ్ అతనిని అంగీకరిస్తాడు. ఎవరైతే ఈ పరీక్షకు సమ్మతించరో అల్లాహ్ వారిని నిరాకరిస్తాడు." *(హసన్, తిర్మిజీ)*

## దీనిలో 11 ప్రకరణములు కలవు

1. వాక్యము (64:11) భావము (అల్లాహ్ విశ్వసించిన వారి హృదయానికి మార్గదర్శకత్వం ప్రసాదించును.)
2. అల్లాహ్ విధించిన విధిపై ఓర్పు వహించుట అల్లాహ్‌ను విశ్వసించుట లో భాగము.
3. ఎవరి వంశమునైన ఎత్తిపొడుచుట ఇస్లాంను ఉల్లంఘించినట్లే.
4. కష్ట సమయములలో ఓర్పు వహించక హింసించుకొనుట, బట్టలు చించుకొనుట, అజ్ఞాన కాలమునాటి పలుకులు పలుకువారు హెచ్చరించబడును.
5. అల్లాహ్ తన దాసుని మంచి కోరును.
6. ఎవరినైతే శిక్షించునో వారి గురించి తెలుపబడినది.
7. అల్లాహ్ ఎవరిని ప్రేమించునో వారి గురించి తెలుపబడినది.
8. అల్లాహ్ విధిపై అసంతృప్తి చెందుట నిషేధించబడినది.
9. పరీక్ష సమయములలో సమ్మతించుటలో చాలా పుణ్యము కలదు.